నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | SIDDIPET | పేజీలు PAGES : 12

# సారొస్తున్నారు..



## నేడు గజ్వేల్‌కు గులాబీ దళపతి..

- నేటి ప్రజా ఆశీర్వాద సభకు ఏర్పాట్లు
- భారీగా జన సమీకరణకు సన్నాహాలు
- సభా ఏర్పాట్లను పరిశీలించిన ప్రజాత్రినిధులు, నాయకులు
- సభను విజయవంతం చేయాలి: ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

గులాబీ దళపతి, ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం గజ్వేల్ పట్టణానికి రానున్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్‌లో నిర్వహించనున్న ప్రజా ఆశీర్వాద సభలో సీఎం పాల్గొంటారు. పట్టణంలోని సంగాపూర్ మార్గంలోని ఐవోసీ భవనం వెనక సభాస్థలిని ఏర్పాటు చేశారు. సభకు సంబంధించి గులాబీ నేతలు భారీ ఏర్పాట్లు చేశారు. సోమవారం ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పాతూరి సుధాకర్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు ఏర్పాట్లను పరిశీలించారు. గజ్వేల్ నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి లక్షమందికి పైగా సభకు హాజరు కానున్నారు. గజ్వేల్ పట్టణం గులాబీమయంగా మారడంతో కార్యకర్తల్లో జోష్ కనిపించింది.

–గజ్వేల్, నవంబర్ 27

10



గజ్వేల్‌లో ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎఫ్‌డీసీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



3

కోహెడ మండలం శనిగరంలో గజమాల వేసి సతీశ్‌కుమార్‌కు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# మళ్లీ ఆశీర్వదించండి

- కోహెడను అభివృద్ధి చేశా..మరింత చేస్తా..
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్
- కోహెడ మండలం శనిగరంలో రోడ్ షో
- పెద్దఎత్తున స్వాగతం పలికిన గ్రామస్తులు

12



## కాంగ్రెస్ నాయకులు మాపై పగబట్టిండ్రు

- మూడు గంటల కరెంట్‌తో ముంచాలని చూస్తున్నరు..
- కాంగ్రెస్ పాలన చీకటి రోజులను ఇంకా మర్చిపోలేము..
- ధరణి పోర్టల్‌తో దళారులకు చెక్‌పడింది..
- బీఆర్ఎస్ పాలనలో 24గంటల కరెంట్‌తో బాగుపడుతున్నం..
- ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతామంటున్న రైతులు
- తమ మద్దతు బీఆర్ఎస్‌కే అంటున్న కర్షకులు

# నోటికాడి కూడును ఎత్తగొట్టిండ్రు

## రైతుబంధు వద్దన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతాం

వ్యవసాయానికి 24గంటల కరెంట్ అవసరం లేదని.. రైతులంతా 10 హెచ్‌పీ మోటర్లు వాడాలంటూ పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే రైతులోకంలో ఆగ్రహం వ్యక్తమవుతున్నది. తాజాగా రైతులపై పగబట్టినట్లు రైతుబంధును ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ అడ్డుకున్నది. దీంతో రైతులు కాంగ్రెస్ పార్టీపై మండిపడుతున్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం, నయవంచన అని ఆరోపిస్తున్నారు. తమ నోటికాడి కూడును ఎత్తగొట్టారని కాంగ్రెస్ పార్టీ నాయకులపై రైతులు మండిపడుతున్నారు. ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరిస్తున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనలో పడిన కష్టాలు మరువలేమని, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీకే తమ మద్దతు అని రైతులు తేల్చి చెబుతున్నారు. - సిద్దిపేట, నవంబర్ 27(నమస్తే తెలంగాణ ప్రతినిధి)

- ప్రాణం ఉన్నంత వరకు ప్రజలకు అండగా ఉంటా
- కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తే ఆగమవుతాం..
- కత్తి పోట్లకు.. ఓట్లతో గుణపాఠం చెప్పాలి
- రాజకీయంగా ఎదుర్కోలేక నాపై దాడి
- దుబ్బాక ప్రజల దీవెనలతో బతికి బయటపడ్డా
- మళ్లీ రాష్ట్రంలో బీఆర్ఎస్‌దే అధికారం
- సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి
- రాయపోల్, తిమ్మక్కపల్లి రోడ్‌షోల్లో పాల్గొన్న ఎంపీ



రాయ్‌పోల్ రోడ్ షోలో మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

# ప్రజాసేవకే జీవితం అంకితం

ప్రాణం ఉన్నత వరకు ప్రజాసేవ చేస్తానని బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి, మెదక్ ఎంపీ ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాయపోల్, తిమ్మక్కపల్లిలో సోమవారం రాత్రి రోడ్ షోల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీజేపీకి ఓటువేసి ఆగం కావద్దన్నారు. దుబ్బాక ప్రజల దీవెనలతో బతికి బయటపడ్డానన్నారు. తనపై కత్తిపోటుకు కారణమైన వారికి ప్రజలు ఓట్ల ద్వారా గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆగం కావొద్దని, ధర్మం.. న్యాయం ఎప్పుడైనా గెలుస్తుందన్నారు. సీఎం కేసీఆర్ సహకారంతో దుబ్బాక నియోజకవర్గాన్ని అదర్శంగా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. – రాయపోల్, నవంబర్ 27

11



రాయ్‌పోల్ రోడ్ షోకు హాజరైన అశేష జనం